


-'ఆదిపూడి'

"రయ్యో" మంటూ వెళ్లిన కారు 'హొయ్యో' మన్న శబ్దం వినగానే వాసుదేవుడికి గాబరయ్యింది. వెంటనే ఈ లోకంలోకి వచ్చి పడ్డాడు.

'ఛ, ఛ! వెధవకారు! వాస్వదేవ్ మీదనుంచి ఒక్కసారి పోనిస్తే, పీడా విరగడై వుండేది! ఎన్నో రోజుల ఆ ఆక్సిడెంట్లు కన్పిస్తాయే! వాడికి ఎన్నోసారికి ప్రతి ... జాగ్రత్తగా డ్రైవ్ చేస్తున్నట్టున్నాడు. . .'

ఆత్మహత్యా ప్రయత్నంలో విఫలుడయిన వాసుదేవరావు ఆలోచనలు పరిపరి విధాలుగా పోసాగాయి. కెలెడియోస్కోపులో రంగులు మారినట్లు మారింది అతని జీవితం. కాలేజీరోజుల్లో షోకిల్లా వాసు ఇప్పుడు ఆరుగురు పిల్లల తండ్రి. జీవితమనే బండి గతుకుల రోడ్డులో నడుస్తుంటే కుదుపులకి తట్టుకోలేక పడుతూ, లేస్తూ పోతున్నాడు. విసిగెత్తిన జీవితంలోనించి విముక్తి కోసం పాకులాడుతున్నాడు.

కాలేజీలో వాసుదేవుడి బంగారు కలలకు అంతు లేదు. ధనవంతుల అమ్మాయి రాధికని ప్రేమించాడు వాసు. ఆమెకూడా అతణ్ణి ప్రాణాధికంగా ప్రేమించింది. బీచికి వెళతారు రోజూ. "వాసూ, నిన్ను వదిలి నేనుండలేను, డియర్" అంటుంది ముద్దు ముద్దుగా, సారా తాగకపోయినా అదే గొంతుతో. "నేను మాత్రం" అంటాడు వాసు, కొత్త సినిమాలో హీరో పోజు కొడుతూ.

రోజులు గడుస్తాయి. బి. ఎస్‌సి. మూడో సంవత్సరంలో రాధికని పెళ్లి చేసుకుంటానని వాళ్ల నాన్న నడిగాడు వాసు.

"ఛట్, వీల్లేదు! మా అమ్మాయిని కలుసుకున్నావంటే డొక్క చీరేస్తా" న్నాడు ఆ తండ్రి ఏదో సినిమాలో ఎస్. వి. లా.

జీవితంమీద ఆశ నశించింది వాసుకి. క్షణాలు యుగాల్లా గడుపుతున్నాడు. హఠాత్తుగా రాధిక ఉత్తరం వ్రాసింది వాసుకి, పార్కులో కలుసుకొమ్మని.

చెరిగిన జుట్టుతో, మాసిన బట్టలతో, పెరిగిన గడ్డంతో పిసలైన ప్రేమ కుడిలా ప్రవేశించాడు వాసు పార్కులోకి. స్నేహితురాలి కోసం ఎదురుచూసే మృత్యువు చిప్పలా చూస్తోంది రాధిక అతని కోసం. అతణ్ణి చూసిన ఆమె కళ్లు విరిసిన మల్లెల్లా అయ్యాయి. పరిగెత్తుకు వచ్చిం దతని వద్దకు. ఇరువురూ కొంచెం సేపు అది పబ్లిక్ పార్కని మరిచి పోయారు. టపటపా రాలాయి ఆనంద బాష్పాలు.

"వాసూ; సన్యాసాయం చేస్తావా?"

"ఏం చెయ్యను, రాధీ నేనిమర్చుల్ని"

"అలా అనకు, వాసూ. ఈ లోకంలో ఏకంతె వర్సు ... ఎవరూ లేరు" ప్రేయసి కి ప్రియుడే ఉత్తముడుగా కనిపించా డాడానికి నిదర్శనం

వాసుకి రావలసిన ఆలోచన రాధికకి వచ్చింది

"వాసూ, అన్నింటికి మనం తెగించాలి. నేను మావాళ్లందరిని వదిలేసి వస్తాను. ఇద్దరం కలిసి ఎక్కడైనా పారిపోదాం."

వాసుకి అంత ధైర్యం లేదు.

"మరి, జీవనోపాధి?"

"ఇంకా రెండు నెలల్లో ఇద్దరికీ బి. ఎస్‌సి. అయిపోతుందిగా! తరవాత వెళ్లామంటే ఉద్యోగం దొరకకపోదు" మార్గాన్ని సూచించింది రాధిక, నిరుద్యోగ సమస్యే లేనట్లు. "పరీక్షలయేవరకు మనం బాగా చదవాలి, వాసూ. ఇది మన జీవితాలకే ఓ పరీక్ష"

సినిమా పాటకాల్లోని డైలాగుల్ని వల్లించుకొని విడిపోలేక విడిపోయారు ప్రేయసీప్రియులు.

రెండు నెల్లూ పుస్తకాల పురుగయ్యాడు వాసు. లేచినా, పడుకున్నా, కూచున్నా, నించున్నా చేతిలో పుస్తకమే. వాడి చదువు చూసి అలసి పోయి హడలిపోయారు విగతావిద్యార్థులు. అతడికే ఫస్టు వస్తుందని భయంతో కాబోలు ఎవరూ పరీక్ష సరిగా వ్రాయలేదు. ఫలితంగా వాసు యూనివర్సిటీ ఫస్టుగా పాసయాడు. అప్లై చెయ్యగానే రాజధానిలో ఉద్యోగం దొరికింది. జీతం నెలకి ఆరువందలు. అనుకున్నట్టు రాధిక వాసుతో వచ్చేసింది తండ్రికి చెప్పకుండా, త్యాగం చేస్తున్నా ననుకొంటూ. కూతుర్ని వదిలి ఉండలేని ఆ తండ్రి వాసును వెదుక్కుంటూ వచ్చాడు. అతనికంటె ఉత్తముడైన అల్లుడు తనకి దొరకడని నిశ్చయించుకున్నాడు. ఆకాశమంత పందిరికింద కౌశికల్యాణాన్ని మరిపిస్తూ జరిగింది రాధిక పెళ్లి వాసుతో.

ఇదీ వాసుదేవుడు కాలేజీలో కన్న కల. ఈ కలతో కథ వ్రాసినా లాభం లేదేమోగానీ, వాసు జీవితంలో ఒక్కటి జరగలేదు. ఇంట్లో పది మాట్లు రిహార్సల్స్ చేసుకుని రాధిక దగ్గరికి వెళ్లాడు వాసు ఓ రోజు, లేని ధైర్యం అరువు తెచ్చుకుని. ఆ రోజు కారు రాలేదేమో ఒంటిగా నడుస్తోంది రాధిక.

"రాధికా" అన్నాడు వాసు చొక్కా గుండీలు సవరించుకొంటూ, ఇటూ అటూ ఎవరూ లేని సమయం చూసి.

ఆగింది రాధిక, సడెన్ బ్రేకు వర్క్ చేసిన కారులా.

"ఏమిటి?" అంది అలవోకగా కళ్లు ఎగరవేస్తూ.

మురిసిపోయాడు వాసు. ఓ క్షణం తన్ను తాను మరిచిపోయాడు.

"ఏమిటి?" అంది రాధిక, కాసేపు నిల్చున్నందుకే కందిపోయినట్లు ఒక కాలు మీదనించి ఇంకో కాలిమీదికి మారుతూ.

"నేను ... నేను"

"ఏమిటి. మీరు?" అంది నవ్వాపు అదుపుకుంటూ.

చెప్పలేకపోయాడు వాసు.

'నాకు మీ నోటుసు రికార్డు కావాలి"

"మీ స్నేహితు లెవరి దగ్గరా లేదూ?" పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రశ్న.

"వాళ్లెవరూ మీ అంత బాగా వ్రాసిఉండరు. . ."

పొగడ్తకి లొంగిపోయింది రాధిక. "ప్లీజ్, బీ కేర్‌ఫుల్" అంది నవ్వుటి బట్టరికార్డు ఇస్తూ.

ఒక్కొక్క మాటా కంఠతా వచ్చేసింది వాసుకి. మన్మథుని బాణాల్లా అనిపించా యతడికి ఆమె చూపులు. రాధిక అటు తిరగ్గానే ప్రేమ మేఘాలమీద ఆకాశంలో విహరిస్తూ రూముకి వచ్చాడు

బీదవాళ్ళకి డబ్బు సంపాదించడం సమస్య అయితే ధనవంతులకి దాన్ని దాచుకోవడం సమస్య; డబ్బుకోసం కోరిక లణుచుకోవడం సమస్య. కోరిక తీర్చుకుంటే చేర్చిన ధనం ఖర్చవుతుందనే బాధ. గుడిసెలో ఉండేవాడి సమస్యలూ, బంగారు భవనంలో నివసించే వాడి సమస్యలూ భేదించినా ఎవరివి వారికే మిక్కుటంగా కనిపిస్తాయి.

దారిలో ఇద్దరు అబ్బాయిల్ని గుద్దిన తరవాత.

అర్ధరాత్రి పన్నెండయింది వాసు ప్రేమలేఖ ముగించేసరికి. దాని కోసం ప్రత్యేకంగా ఒక లెటర్‌పాడ్ కొనుక్కు వచ్చాడు. లెటర్ వ్రాసేసరికి అందులో రెండు కాగితాలే మిగిలాయి, లేఖ ఒక కాగితం మాత్రమే వ్రాసినా. ఆ రాత్రి అతడికి నిద్రే పట్టలేదు. ఏ కాస్త పట్టినా అందులో హనీమూన్ కలలే. రెండో రోజు రికార్డులో ఆ కాగితం పెట్టి రాధిక కిచ్చేసమయానికి వాసు గుండె నిమిషానికి వందసార్లు కొట్టుకుంటూంది.

"థాంక్స్" అన్న వాసు మాటకి, "నో మెన్షన్స్" అంటూ పుచ్చుకుంది రాధిక రికార్డు.

"ఐ విల్ మీట్ యు ఎగైన్ టుమారో. రేపు మళ్ళీ కలుసుకుంటాను" అంటూ వచ్చేశాడు.

రెండో రోజు నాలుగు మాట్లు షేవ్ చేసుకుని రూమ్‌మేటు స్నోనీ, పౌడరనీ మొఖమంతా దట్టించి రాధిక వెనక పడ్డాడు వాసు "రాధీ" అంటూ. చటుక్కున వెనక్కి తిరిగింది రాధిక. ఆమె ముఖం అరుణవర్ణంతో కెంపులీనుతూంది. సిగ్గువల్లకాదు, కోపంవల్ల. ముఖకవళికలు అనుకూలంగా లేకపోవడంతో గుటకలు మింగాడు. చటుక్కున పుస్తకంలోనించి సున్నితమైన ఎర్రగులాబీ కాగితాన్ని తీసి ముక్కలు ముక్కలుగా చించి అతడిమీద పడేసింది. వాసు నోరు తెరుచుకుని చూస్తూండగానే హై హీల్సు టకటకలాడించుకుంటూ వెళ్ళిపోయింది. హిట్లరు ఇనపపాదాల కింద నలిగిపోయిన సైనికుడిలా అయింది వాసు పరిస్థితి.

ఇది వాసు ప్రేమాయణం. తరవాత అతడి తండ్రి కమలాన్ని చూశాడు. కమలం వాసునీ, ఆరువేల కట్నం వాసు తండ్రినీ పెళ్ళి చేసుకోవడం ఒక్కసారే జరిగాయి. కొత్త పెళ్ళాం కాబట్టి పెళ్ళి అయిన కొత్తలో కమలం వాసుకి చాలా నచ్చింది. బి. ఎస్‌సి. వాసుకి రెండువందలయాభై రూపాయల ఉద్యోగం దొరకడం అదృష్టమనే చెప్పాలి!

ఫామిలీ ప్లానింగ్ అడ్వర్‌టైజ్‌మెంట్లు మిక్కుటంగా కనబడుతున్నా, వాసుదేవరావు ఆరుగురు పిల్లల తండ్రి అయ్యాడు. ఎదుగూ బొదుగు లేని జీవితంలో ఎన్నో దెబ్బలు తిన్నాడు. కాపరానికి వచ్చాక కమలం మెడలో నగలు తరగడమే కాక పెరగడం కనిపించలేదు.

ఎక్కువ ఉన్న వాడి దగ్గిరకే డబ్బు వెళ్ళినట్టు, బీదవానికే అన్ని కష్టాలూ వస్తాయి. అన్ని విధాలుగా భార్యకి చేదోడు వాదోడుగా ఉండే పెద్దకూతురు సంధ్యకి టి. బి. అనగానే గుండె గుభేలుమంది వాసుదేవానికి. స్నేహితుడైన చంద్రశేఖర్ ఉచితంగా మందులిస్తూంటే అభిమానం అడ్డుపడుతూన్నా ఏమీ అనలేక ఊరుకున్నాడు, తన అభిమానం కోసి కూతురు ప్రాణాన్ని బలిపెట్టలేక.

"నాకు చచ్చిపోవాలని ఉంది, శేఖర్. ఏదైనా మందివ్వవూ" అంటూ అడుగుతున్న స్నేహితుణ్ణి జాలిగా చూశాడు చంద్రశేఖర్. అతడిని ఓదార్చవలసిన అవసరం తనకు ఉందని నిశ్చయించుకున్నాడు.

"ఒరేయ్, వాసూ, ను వ్వేమిటి? పురుషుడివి. ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చుకొని నీ వాళ్ళని ఓదార్చవలసిన కుటుంబం పెద్దవి నువ్వే ఇలా దిగజారితే మిగతావాళ్ళ పరిస్థితి ఆలోచించు."

"శేఖర్, నువ్వే నా పరిస్థితిలో ఉంటే, ఈ సమస్యలు నిన్ను చుట్టుముట్టి చిత్రవధ చేస్తూంటే అభాగ్యుడి ఆర్తనాదం విలువ నీకు తెలిసేది."

"సమస్యలంటూ ఘోషిస్తున్నావు. సమస్యలు లేని దెవరో నాకు చూపించు. బీదవాళ్ళకి డబ్బు సంపాదించడం సమస్య అయితే ధనవంతులకీ దాన్ని దాచుకోవడం సమస్య. డబ్బు కోసం కోరిక లణుచుకోడం సమస్య. కోరిక తీర్చుకుంటే చేర్చిన ధనం ఖర్చవుతుందనే బాధ. గుడిసెలో ఉండేవాడి సమస్యలూ, బంగారుభవనంలో నివసించేవాడి సమస్యలూ వేధించినా, ఎవరివి వారికే మిక్కుటంగా కనిపిస్తాయి. అయినా సమస్యలు చుట్టుముట్టాయని విలపించడంలో ప్రయోజనం లేదు. వాటిని తప్పించుకోడంలోనే ఉంది గొప్పతనం."

"శేఖర్, డబ్బులో పొర్లాడుతూ సుఖం తప్ప ఇంకోటి ఎరగని నీకు చెప్పినా నా బాధ అర్థం అవదు. కడుపు నిండా విందులు కుడిచేవాడి కేం తెలుస్తుంది ఆకలి బాధ?"

"వాసూ! మనమంతా చేసేది ఒకే తప్పు. అనవసరమైన ప్రాముఖ్యం డబ్బు కిస్తున్నాం. మనిషికి డబ్బెంత అవసరమో డబ్బుకీ మనిషి అంతే అవసరం!"

"......"

"సరే, నా కోసం పేషంట్సు వెయిట్ చేస్తూంటారు. మళ్ళీ కలుద్దాం. ప్లాట్‌ఫారమ్‌మీద పడుకుని ఉండేవాడుగూడా ఆనందంగా రోజులు గడుపుతూండే ఈ రోజుల్లో ను వ్విలా ఉండడం నాకేం బాగాలేదు."

"అక్కడే పొరబడుతున్నావ్, శేఖర్. కోరికలు తీర్చుకోగలిగి ధనవంతుడు సుఖంగా ఉన్నాడు. కోరిక లణుచుకొన్న బీదా ఆనందంగానే [illegible] ఈ మధ్యతరగతి కుటుంబీకులే అన్ని ఆవేదనలకీ ఆహుతి అవుతున్నారు."

"వాసూ, ఎప్పటికైనా జరిగిన జీవితంలోని వెలుగురేఖల్ని భవిష్యత్తులోకి తీసుకువెళుతూ చీకటిని మరిచిపోవడం మంచిది. ఇది ఎందుకు జరగాలనడంకంటె ఎందుకు జరగకూడదనడం వివేకవంతమైన ప్రశ్న. సరే, సంధ్యని సాయంత్రం పిల్చుకురా! రేపు నేనే వస్తాను."




ఇంకా వాసుదేవరావు అక్కడే నిల్చోడం చూశాడు చంద్రశేఖరం.

"ఏమిటలా నిలబడ్డావు? ఏమైనా కావాలా?"

"నాకు రాత్రిళ్ళు నిద్ర పట్టడం లేదు. స్లీపింగ్ పిల్స్ ప్రిస్క్రైబ్ చేస్తావా?"

ముఖంమీద నవ్వు మాయమైంది చంద్రశేఖర్‌కి.

"నిద్రకి మాత్రమే అడుగుతున్నాను. రాత్రి అయినా ఈ బాధలు మరిచిపోయి సుఖంగా పడుకోనివ్వు."

"ఆల్‌రైట్. మినిమమ్ క్వాంటిటీ రాస్తున్నా"నంటూ ప్రిస్క్రిప్షన్ అందిం[illegible] రావుకి.

"వెళ్ళివస్తా"నంటూ బయటికి అడుగిడిన వాసుదేవరావుకి 'పూర్ ఫావ్' అని శేఖర్ అనుకోవడం లీలగా వినిపించింది. రోడ్డులో నడుస్తూ అనుకోసాగాడతడు: 'శేఖరానికి ఎంత చెప్పినా నా పరిస్థితి అర్థం కాదు.'

అయినా ఆడవాళ్ళకి అసలు బుద్ధి లేదు. మూడో వాడు పుట్టిందగ్గిరనించి చెపుతూనే ఉంది కమలం ఇంట్లో గిన్నెలు

